క్లుప్తంగా

రైతులను ఆదుకోవాలి

తొర్రూరు: అకాల వర్షాలతో నష్టపోయిన రైతులు ఆదుకొని, పంట నష్టపరిహారం చెల్లించాలని మాజీ టీపీసీసీ సభ్యులు ముత్తినేని సోమేశ్వర్‌రావు అన్నారు. సోమవారం డివిజన్ కేంద్రంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు చెవిటి సధాకర్ అధ్యక్షతన ముఖ్య కార్యకర్తలతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. వరి, మొక్కజొన్న, మిర్చి, పంటలతో పాటు మామిడి రైతులు తీవ్రంగా నష్టపోయారని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా నాయకులు అచ్చిరెడ్డి, తాళ్లపల్లి భిక్షం గౌడ్, బీసీ సెల్ నాయకులు పాల్గొన్నారు.

తహసీల్దార్‌కు వినతి

గూడూరు: ఇటీవల కురుస్తున్న వడగళ్ల వర్షాలకు మండలంలో పంటలు దెబ్బతిని ఎంతో మంది రైతులు ఆర్థికంగా నష్టపోయారని, వారందరికీ ప్రభుత్వం వెంటనే నష్టపరిహారం చెల్లించాలని సీపీఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ, ఏఐకేఎంఎస్ మండల ప్రధాన కార్యదర్శి గజ్జి లింగయ్య తహసీల్దార్ అశోక్‌కుమార్‌కు వినతిపత్రం అందించారు.

ఐఎఫ్‌టీయూ జిల్లా కమిటీ ఎన్నిక



అధ్యక్షుడు, ప్రధాన కార్యదర్శి

నెహ్రూసెంటర్: భారత కార్మిక సంఘాల సమాఖ్య (ఐఎఫ్‌టీయూ) జిల్లా నూతన కమిటీ ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు పర్వత కోటేష్, హలావత్ లింగన్న సోమవారం తెలిపారు. జిల్లా అధ్యక్షులుగా పర్వత కోటేష్, ఉపాధ్యక్షులుగా ఎండీ జబ్బార్, ప్రధాన కార్యదర్శిగా హలావత్ లింగన్న, సహాయ కార్యదర్శిగా రాసమల్ల ఉప్పలయ్య, కోశాధికారి జాటోత్ బిక్షపతిలను ఎన్నుకున్నారు.

డ్రాయింగ్‌లో విద్యార్థుల ప్రతిభ



కురవి: రంగోత్సవ్ సెలబ్రేషన్స్ ముంబాయి అంతర్జాతీయ స్థాయిలో నిర్వహించిన డ్రాయింగ్ పోటీల్లో సీరోలు మండలం కాంపల్లి జెడ్పీ హైస్కూల్‌కు చెందిన విద్యార్థులు ప్రతిభ కనబరిచినట్లు పాఠశాల హెచ్‌ఎం లక్ష్మీనారాయణ తెలిపారు. సోమవారం హెచ్‌ఎం లక్ష్మీనారాయణ, సర్పంచ్ తోటశోభారాణిరమేష్, ఎంపీటీసీ, ఉపాధ్యాయులు, డ్రాయింగ్ మాస్టర్ తోపాటు విద్యార్థులను అభినందించారు.

పశుమిత్రలకు వేతనాలు నిర్ణయించాలి



మహబూబాబాద్: పశువులకు వైద్యసేవలు అందిస్తూ నిరంతరం పాడిపరిశ్రమ అభివృద్ధికి పాటుపడుతున్న పశుమిత్రలకు వేతనాలు నిర్ణయించాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి కుంట ఉపేందర్ డిమాండ్ చేశారు. సీఐటీయు ఆధ్వర్యంలో పశుమిత్రలు సోమవారం కలెక్టరేట్ వద్ద ధర్నా చేశారు. కార్యక్రమంలో రజిని, శారద, , హేమలత, అరుణ, ఉపేంద్ర, రజిత, శోభ, ఉమారాణి, మంగమ్మ పాల్గొన్నారు.

తాగునీటి సమస్యపై దృష్టి సారించాలి



దోర్నకల్: గ్రామాల్లో తాగునీటి సమస్యల పరిష్కారంపై సిబ్బంది దృష్టి సారించాలని ఎంపీడీఓ అపర్ణ ఆదేశించారు. స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో సోమవారం నీటి ఎద్దడిపై నిర్వహించిన సమావేశంలో ఎంపీడీఓ మాట్లాడుతూ.. గ్రామాల్లో నీటి సరఫరాపై ప్రతీ రోజూ కార్యదర్శులు, ఆర్‌డబ్ల్యూఎస్, మిషన్ భగీరథ సిబ్బందితో సమీక్ష జరుపుకోవాలని సూచించారు. కార్యక్రమంలో డీఈలు స్వామిదాసు, గుప్తా, ఎంపీఓ మున్వర్‌బేగ్, ఏఈలు అరుణ, సుమన్, తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి

మహబూబాబాద్: ఆల్ హమాలీ కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కుమ్మరి కుంట్ల నాగన్న డిమాండ్ చేశారు. సంఘం ఆధ్వర్యంలో సోమవారం స్థానిక తహసీల్దార్ కార్యాలయం ఎదుట ఆందోళన చేసి తహసీల్దార్ నాగభవాణికి వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా నాగన్న మాట్లాడుతూ.. కార్మికులకు ప్రమాదం జరిగితే నష్టపరిహారం ఇవ్వాలన్నారు. 50సంవత్సరాలు దాటిన వారికి రూ.3వేల పింఛన్‌తో పాటు డబుల్ బెడ్రూం ఇళ్లు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో శ్రీను, లక్ష్మణ్, వెంకన్న, సతీష్, రవి, హేమా,రా జు, శ్రీను పాల్గొన్నారు.

'కంటి వెలుగు' దేశానికే ఆదర్శం

- ఎమ్మెల్యే డీఎస్ రెడ్యానాయక్


మరిపెడ రూరల్: తాళ్లఊకల్‌లో కంటివెలుగు శిబిరాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే రెడ్యానాయక్


మహబూబాబాద్ రూరల్: కంటివెలుగు ప్రారంభిస్తున్న సర్పంచ్

మరిపెడ రూరల్: సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన కంటివెలుగు కార్యక్రమం దేశానికే ఆదర్శమని ఎమ్మెల్యే డీఎస్ రెడ్యానాయక్ అన్నారు. మరిపెడ మండలం తాళ్లఊకల్ గ్రామ పంచాయతీ పరిధిలో పీహెచ్‌సీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రెండో విడత కంటివెలుగు శిబిరాన్ని ఎమ్మెల్యే సోమవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ చాపల యాదగిరిరెడ్డి, సర్పంచ్ బొలగాని మన్మధ, నాయకులు శ్రీనివాస్‌రెడ్డి, బొలగాని శ్రీను, నందారపు నగేష్, పాల్గొన్నారు. బోల్య తండా గ్రామ పంచాయతీ పరిధిలో ఎమ్మెల్యే సీసీ రోడ్డు పనులు ప్రారంభించారు.

డోర్నకల్: మండలంలోని బొడ్రాయితండా గ్రామంలో సోమవారం కంటి వెలుగు శిబిరాన్ని సర్పంచ్ తేజావత్ గమ్మిరాజు ప్రారంభించారు. కార్యక్రమంలో పీహెచ్‌సీ వైద్యుడు పృథ్వీ, ఉపసర్పంచ్ భాస్కర్, ఏఎన్‌ఎం మేరీ పాల్గొన్నారు.

కురవి: కంటివెలుగును సద్వినియోగం చేసుకోవాలని ఎంపీపీ పద్మావతిరవినాయక్ అన్నారు. సోమవారం సీరోలు మండలం కాంపల్లి, కురవి మండలంలోని మోద్గులగూడెం, నేరడ గ్రామాల్లో కంటి వెలుగు కార్యక్రమాలను సర్పంచ్‌లు తోటశోభారాణిరమేష్, గుండోజు శ్రీనివాసాచారి ఆధ్వర్యంలో ఎంపీపీ ప్రారంభించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ సరస్వతీ, ఉపసర్పంచ్‌లు చంద్రయ్య, హేమంత్, మాజీ వైస్ ఎంపీపీలు రవీందర్, పెద్ది వెంకన్న, రాములు, దేవేందర్‌రెడ్డి పాల్గొన్నారు.

పెద్దవంగర: కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని పోచంపల్లి ఎంపీటీసీ బానోత్ విజయ సోమన్న అన్నారు రాజ్‌మాన్ సింగ్ తండాలో కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ హరిసింగ్, హరికిష్ణ, నరేష్, ఆనంద్, సూపర్‌వైజర్ అనంతలక్ష్మి, జీపీ కార్యదర్శి మహేష్, పావని పాల్గొన్నారు.

మహబూబాబాద్ రూరల్: మండలంలోని దామ్య తండా గ్రామపంచాయతీలో కంటి వెలుగు కార్యక్రమాన్ని సర్పంచ్ బానోత్ మీరాదామునాయక్ ప్రారంభించారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ కళ్యాణిమోహన్, కార్యదర్శి జగన్, వార్డు సభ్యుడు భీముడు, కో ఆప్షన్ సభ్యులు నవీన్, ఏఎన్‌ఎంలు, ఆశా కార్యకర్తలు, అంగన్వాడీలు పాల్గొన్నారు.

సీఎం చిత్రపటానికి క్షీరాభిషేకం


దోర్నకల్: పాలాభిషేకం చేస్తున్న సెర్ప్ ఉద్యోగులు

చిన్నగూడూరు: తెలంగాణ ప్రభుత్వం ఉద్యోగులకు అన్నివిధాలా అండగా ఉంటుందని ఎమ్మెల్యే రెడ్యానాయక్ అన్నారు. గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ (సెర్ప్) ఉద్యోగులకు తెలంగాణ ప్రభుత్వం పేస్కేల్ జీఓ జారీచేయడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ సోమవారం మండలంలోని ఉగ్గంపల్లిలో కేసీఆర్ చిత్రపటానికి సెర్ప్ ఉద్యోగులతో కలిసి ఎమ్మెల్యే క్షీరాభిషేకం చేశారు. కార్యక్రమంలో శంకర్, కిరణ్‌కుమార్, పాపయ్య, రాములు, వీరయ్య, సీసీలు స్వర్ణలత, నళిని, రాధ, మల్లేష్, శ్రీరాములు, కృష్ణయ్య, రామారావు, ఇందిర, రుక్మిణి, తదితరులు పాల్గొన్నారు.

బయ్యారం: బయ్యారంలోని ఐకేపీ కార్యాలయంలో సోమవారం ఉద్యోగులు సీఎం కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. కార్యక్రమంలో ఉద్యోగులు వీరారెడ్డి, అలీ, ఉమా, ఉపేంద్ర పాల్గొన్నారు.

కురవి: మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో సోమవారం ఐకేపీ సిబ్బంది ఆధ్వర్యంలో సీఎం కేసీఆర్ చిత్రపటానికి ఐకేపీ ఏపీఎం కిరణ్‌కుమార్, ఎంపీపీ గుగులోత్ పద్మావతిలు పాలాభిషేకం నిర్వహించారు. బాణసంచా పేల్చి సంబురాలు జరుపుకుని స్వీట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంపీడీఓ సరస్వతీ, సీసీలు రామారావు, ఇందిర, ఉషారాణి, సతీష్, కృష్ణయ్య, సులోచన, వసుమతి, మండల సమాఖ్య సిబ్బంది శోభ, జననీ, వెంకన్న, ఈజీఎస్ సిబ్బంది, మండల పరిషత్ సిబ్బంది పాల్గొన్నారు.

దోర్నకల్: స్థానిక ఐకేపీ కార్యాలయంలో సీఎం కేసీఆర్ చిత్రపటానికి సోమవారం గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ(సెర్ప్) ఉద్యోగులు పాలాభిషేకం చేశారు. కార్యక్రమంలో ఏపీఎం శంకర్‌నాయక్, మండల సమైఖ్య కార్యదర్శి శారద, కోశాధికారి నాగమణి, సీసీలు స్వర్ణ, రాధ, మంజుల పాల్గొన్నారు.

సిట్టింగ్ జడ్జితో విచారణ చేపట్టాలి



దీక్షలో మాట్లాడుతున్న గుగులోతు లక్ష్మణ్‌నాయక్

మరిపెడ: టీఎస్‌పీఎస్సీ పేపర్ లీకేజీపై సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని బీజేపీ డోర్నకల్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ గుగులోతు లక్ష్మణ్‌నాయక్ డిమాండ్ చేశారు. ఈ మేరకు మరిపెడలో సోమవారం నిరసన దీక్ష చేపట్టారు. పరీక్ష రాసిన అభ్యర్థికి ఒక్కొక్కరికి రూ.లక్ష చొప్పున పరిహారం ఇవ్వాలను. దీక్షలో పార్టీ నియోజక వర్గ కన్వీనర్ తాడ పూర్ణచందర్‌రెడ్డి, మండల అధ్యక్షుడు రమేష్, వెంకటరెడ్డి, లింగానాయక్, యాకయ్య, లక్ష్మణ్‌నాయక్, నాగేష్, రెహమాన్ పాల్గొన్నారు.

సీఎంఆర్‌ఎఫ్ చెక్కుల పంపిణీ


మహబూబాబాద్: చెక్కులు పంపిణీ చేస్తున్న ఎంపీ కవిత

మహబూబాబాద్: ఆరోగ్య శ్రీలో వర్తించని వ్యాధుల కోసమే సీఎం రిలీఫ్ ఫండ్ అని ఎంపీ మాలోత్ కవిత అన్నారు. స్థానిక ఎంపీ క్యాంపు కార్యాలయంలో సోమవారం రూ.18,50,000 విలువ చేసే సీఎంఆర్‌ఎఫ్ చెక్కులను 60మంది లబ్ధిదారులకు ఎంపీ అందజేశారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ నాయకులు పర్కాల శ్రీనివాస్‌రెడ్డి, కెఎస్‌ఎన్ రెడ్డి, ముత్యం వెంకన్న, విద్యాసాగర్, కోటిలింగం పాల్గొన్నారు.

చిన్నగూడూరు: అభాగ్యులకు అండగా సీఎం రిలీఫ్ ఫండ్ ఆర్థికభరోసా కల్పిస్తుందని ఎమ్మెల్యే రెడ్యానాయక్ అన్నారు. సోమవారం మండలంలోని ఉగ్గంపల్లిలో తన నివాసంలో నియోజకవర్గంలోని వివిధ గ్రామాలకు మంజూరైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. నాయకుడు అయూబ్‌పాషా, లబ్ధిదారులు ఉన్నారు.

పెద్దవంగర: మండలంలోని చిట్యాల గ్రామానికి చెందిన ఆవుల కవితకు మంజూరైన సీఎం రీలీఫ్‌ఫండ్ రూ. 60వేల చెక్కును సోమవారం సర్పంచ్ రావుల శ్రీనివాస్ రెడ్డితో కలిసి ఎంపీపీ రాజేశ్వరీ ఐలయ్య అందజేశారు. కార్యక్రమంలో నాయకులు రమేష్, సోమన్న, శివయ్య, సత్యనారాయణ, వెంకన్న, సోమేశ్వర్, మహేష్ పాల్గొన్నారు.

పోరాట యోధుడు ఠాణునాయక్


గార్ల: నివాళులర్పిస్తున్న నాయకులు

గార్ల: పోరాటయోధుడు రాణునాయక్ వర్ధంతిని పురస్కరించుకొని సోమవారం ఆయన చిత్రపటానికి గిరిజన నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో గిరిజన సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు హరినాయక్, పూల్‌సింగ్, వీరన్న, రాంబాబు, రాజేష్, రమేష్, పోమ్యా, తదితరులు పాల్గొన్నారు.

కురవి: తెలంగాణ సాయుధ పోరాట యోధుడు ఠాణునాయక్ విగ్రహాన్ని హైదరాబాద్‌లోని ట్యాంక్ బండ్‌పై పెట్టాలని తెలంగాణ గిరిజన సంఘం జిల్లా నాయకుడు మాలోత్ కిషన్‌నాయక్ డిమాండ్ చేశారు. ఠాణునాయక్ వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో బానోత్ దేవానాయక్, రాందాస్, రంగానాయక్, రాజా నాయక్, భద్రం, మురళీ, అఖిల, కాంతి, కవిత, ధర్మసోత్ మాజీ పాల్గొన్నారు.

నెహ్రూసెంటర్: పేద ప్రజల అభ్యున్నతి కోసం పోరాడిన లంబాడీల ముద్దబిడ్డ జాటోత్ ఠాణునాయక్ విగ్రహాన్ని హైదరాబాద్‌లోని ట్యాంక్‌బండ్‌పై ఏర్పాటు చేయాలని సేవాలాల్ సేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధరావత్ వెంకన్ననాయక్ అన్నారు. ఠాణునాయక్ వర్ధంతి సందర్భంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో పద్మబాయి, దిలీప్‌నాయక్, మాలునాయక్, వైఎస్సార్ టీపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ రాములునాయక్ పాల్గొన్నారు.

పగిలిన భగీరథ పైపు

కొత్తగూడ: మండలానికి తాగునీరు సరఫరా చేసే మిషన్ భగీరథ ప్రధాన పైపు ఆదివారం రాత్రి పగిలింది. వివరాలు ఇలా ఉన్నాయి.. మండల కేంద్రంలోని గుంజేడు రోడ్డులో ఖాజా తన ఇంటి ఆవరణలో బోరు వేసేందుకు యత్నింస్తుండగా బోరు బిట్టు తగిలి పైప్ లైన్ పగిలింది. దీంతో తాగు నీరు వృథాగా పోయింది. విషయం తెలుసుకున్న భగీరథ అధికారులు మరమ్మతులు చేపట్టారు.

అన్నీ తానై..

- అచేతన స్థితిలో మంచానికే పరిమితమైన భర్త
- ఏడాదిగా సేవలందిస్తున్న భార్య
- రూ.10లక్షల వరకు ఖర్చు
- దాతలు ఆదుకోవాలని విజ్ఞప్తి


వీల్ చైర్‌లో బయటికి తీసుకువస్తున్న భార్య

మహబూబాబాద్: ప్రమాదవశాత్తు విద్యుత్ స్తంభంపై నుంచి క్రింద పడి కుడి చేయి కోల్పోవడం తోపాటు వెన్నుముక దెబ్బతిని రెండు కాళ్లు చచ్చుబడి భర్త అచేతన స్థితిలో మంచానికే పరిమితం అయ్యాడు. కాగా భార్య అన్ని తానై భర్తకు సేవలందిస్తుంది. భర్తకు ఆపరేషన్ కోసం ఇతరత్రా వాటి కోసం అప్పు చేసి రూ.10లక్షల వరకు ఖర్చు చేసింది. ప్రతి నెల అతనికి చికిత్స నిమిత్తం రూ.15వేలు ఖర్చు అవుతుండడంతో అది కూడా పెనుభారం మారింది . దీంతో ఆర్థిక ఇబ్బందులతో భార్య సతమతమవుతుంది.

జిల్లా కేంద్రంలోని వెంకటేశ్వర్ల బజార్‌కు చెందిన నక్క రఘు ప్రసాద్ పావణి దంపతులకు ఒకటో తరగతి చదువుతున్న కుమారుడు ఉన్నాడు. కాగా రఘు ప్రసాద్ టీవీ డిష్‌లో పనిచేస్తు కుటుంబాన్ని పోషించేవాడు. కాని గత ఏడాది ఏప్రిల్ 14న మానుకోట మండలంలోని రంగశాయి పేట గ్రామంలో డిష్‌కు సంబంధించిన సమస్య రావడంతో విద్యుత్‌స్తంభం ఎక్కి వైర్లను సరి చేసే క్రమంలో 11కేవీ విద్యుత్ తీగ తగిలి విద్యుదాఘాతంతో రఘుప్రసాద్ కింద పడిపోయాడు. వెంటనే ఆస్పత్రిలో చేర్పించి చికిత్స అందించారు. పది లక్షల ఖర్చు చేసినా అతను నిలకడలేని స్థితి. దీంతో అతడి కుడి చేయి మోచేతి వరకు తొలగించడంతోపాటు వెన్నుముక దెబ్బతిని రెండు కాళ్లు చచ్చు బడిపోయాయి. దీంతో అచేతన స్థితిలో మంచానికే పరిమితమయ్యాడు.

దాతల కోసం ఎదురు చూపు..

దాతలు ఎవ్వరైనా ముందుకు వస్తే ఈనంబర్‌కు 82976 32382 సంప్రదించాలని అతని భార్యతో పాటు బంధువులు కోరుతున్నారు.

పీహెచ్‌సీలో చోరీ

కేసముద్రం: ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గుర్తుతెలియని వ్యక్తులు చొరబడి టీవీ, స్పీకర్‌లను అపహరించిన సంఘటన మండల కేంద్రంలో చోటుచేసుకుంది. ఎస్సై రమేష్‌బాబు తెలిపిన వివరాల ప్రకారం.. మండల కేంద్రంలోని పీహెచ్‌సీ ఎప్పటిలాగే వైద్యసిబ్బంది డ్యూటీ ముగియడంతో, తాళం వేసి వెళ్లిపోయారు. శనివారం రాత్రి గుర్తుతెలియని వ్యక్తులు పీహెచ్‌సీకి వేసిన బెడం, తాళాలను పగులగొట్టి, లోనికి ప్రవేశించారు. గదిలోని రూ.30వేల విలువ గల టీవీ, రూ.15వేల విలువైన స్పీకర్‌ను అపహరించుకుని వెళ్లారు. సోమవారం ఉదయం ఆసుపత్రికి వచ్చిన వైద్యసిబ్బంది తాళాలు పగులగొట్టి చోరికి పాల్పడిన విషయాన్ని గుర్తించి, పోలీసులకు సమాచారం అందించారు. కాగా క్లూస్ టీం సంఘటన స్థలానికి చేరుకుని, ఆధారాలను సేకరించారు.

గుడుంబా స్థావరాలపై దాడులు

నెల్లికుదురు: మండలంలోని నర్సింహులగూడెం గ్రామంలో గుడుంబా స్థావరాలపై పోలీసు సిబ్బందితో కలిసి సోమవారం దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో 500లీటర్ల బెల్లం పానకం ధ్వంసం చేసి, రెండు క్వింటాళ్ల బెల్లం, 3కిలోల పటిక బెల్లం, 5లీటర్ల గుడుంబాను సీజ్ చేసినట్లు తెలిపారు. ఎస్సై బి.రాణాప్రతాప్, సిబ్బంది పాల్గొన్నారు.

చికిత్స పొందుదుతున్న వ్యక్తి మృతి

మహబూబాబాద్ రూరల్: జిల్లా కేంద్రం శివారులోని మున్నేరు వాగు సమీపంలో ఈనెల 15వ తేదీ రాత్రి ద్విచక్ర వాహనాన్ని తవేరా వాహనం ఢీకొట్టిన ప్రమాదంలో తీవ్రంగా గాయపడి వరంగల్ ఎంజీఎంలో చికిత్స పొందుతున్న పాయం నరసింహారావు (28) సోమవారం మృతిచెందాడని టౌన్ ఎస్సై బైరు గోపి తెలిపారు.

దెబ్బతిన్న పంటల పరిశీలన


నర్సింహులపేట: కొమ్ములవంచలో మామిడి తోటను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే రెడ్యానాయక్


గంగారం: పంటలను పరిశీలిస్తున్న ఆర్డీఓ కొమురయ్య


నెల్లికుదురు: దెబ్బతిన్న మొక్కజొన్నను పరిశీలిస్తున్న ప్రజాప్రతినిధులు, అధికారులు


కురవి: మొక్కజొన్న పంటను పరిశీలిస్తున్న నాయకులు

జిల్లా వ్యాప్తంగా వడగళ్ల వానకు దెబ్బతిన్న పంటలను అధికారులు, నాయకులు, ప్రజాప్రతినిధులు సోమవారం పరిశీలించారు. గంగారం, కొత్తగూడంలో దెబ్బతిన్న పంటలను మహబూబాబాద్ ఆర్డీఓ కొమురయ్య పరిశీలించాడు. నర్సింహులపేట, దంతాలపల్లిలో ఎమ్మెల్యే డీఎస్ రెడ్యానాయక్ మొక్కజొన్న, మామిడి, వరి పంటలను అధికారులతో కలిసి పరిశీలించి మాట్లాడారు. నష్ట పరిహారంపై నివేదికను అందజేసి పరిహారం అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశించాడు. కార్యక్రమంలో జిల్లా ఉద్యాన శాఖ అధికారి సూర్యనారాయణ, ఏడీఏ శోభన్‌బాబు, తహసీల్దార్ వివేక్, ఎంపీడీఓ సత్యనారాయణరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

\- సాక్షి నెట్‌వర్క్

సంక్షిప్త సమాచారం

చెత్త రహిత పట్టణంగా తీర్చిదిద్దుతాం

తొర్రూరు: తొర్రూరు పట్టణాన్ని చెత్తరహిత డివిజన్‌గా కేంద్రంగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నామని మున్సిపల్ కమిషనర్ సింగారపు కుమార్ అన్నారు. సోమవారం తొర్రూరు డివిజన్ కేంద్రంలోని 3, 12, 15, వార్డుల్లో తిరిగి సమస్యలపై ఆరా తీశారు. కార్యక్రమంలో మున్సిపాల్ ఏఈ రంజిత్, శానిటరీ ఇన్‌స్పెక్టర్ దేవేందర్ పాల్గొన్నారు.

బాధ్యతతో వ్యవహరించాలి

దంతాలపల్లి: ప్రతి ఒక్కరూ బాధ్యతతో వ్యవహరించినప్పడే స్వచ్ఛభారత్ పూర్తిగా రూపు దిద్దుకుంటుందని జిల్లా పరిషత్ ఉపాధ్యక్షుడు నూకల వెంకటేశ్వరరెడ్డి అన్నారు. సోమవారం మండల కేంద్రంలో గల రైతవేదిక కేంద్రంలో నిర్వహించిన స్వచ్ఛ భారత్‌పై అవగాహన సదస్సులో ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో ఎంపీపీ ఓలాద్రి ఉమా, రైతుసమితి మండల కోఆర్డినేటర్ మల్లారెడ్డి, సహకార సంఘం చైర్మన్ సంపెట రాము, ఎంపీడీఓ విజయలక్ష్మి, సమన్వయకర్తలు పాల్గొన్నారు.

కంఠమహేశ్వరస్వామి వేడుకలు

తొర్రూరు రూరల్: మండలంలోని ఖానాపురం గ్రామంలో గౌడ కులస్థుల దైవమైన కంఠామహేశ్వరస్వామి పండుగ వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు.

ముల్కనూరు సొసైటీ సందర్శన

బయ్యారం: రాష్ట్రంలో ఆదర్శ సొసైటీగా గుర్తింపు పొందిన హనుమకొండ జిల్లా ముల్కనూరు సొసైటీని సోమవారం బయ్యారం సొసైటీ పాలకవర్గం సందర్శించింది. కార్యక్రమంలో సొసైటీ జనరల్ మేనేజర్ రామ్‌రెడ్డి, అధ్యక్ష, ఉపాధ్యక్షులు మధూకర్‌రెడ్డి, సత్యనారాయణ, సర్పంచ్ కోటమ్మ, ఎంపీటీసీ శైలజ, పాలకవర్గ సభ్యులు పాల్గొన్నారు.

పిల్లలను వేధిస్తే పోక్సో చట్టం వర్తింపు

మరిపెడ: పిల్లలను వేధిస్తే పోక్సో చట్టం కింద కేసులు నమోదు అవుతాయని చైల్డ్‌లైన్ కోఆర్డినేటర్ వెంకటేష్ అన్నారు. మరిపెడ మున్సిపాలిటీ కేంద్రంలోని సీతారాంపురం పాఠశాలలో విద్యార్థులకు చైల్డ్‌లైన్‌పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఐడీడు పిల్లలపై వేధింపులు జరిగినా 1098కు ఫోన్ చేసి ఫిర్యాదు చేయాలని సూచించారు. హెచ్‌ఎం మాధూరి, రామ్మోహన్ బయగాని, చైల్డ్ స్టాఫ్‌నర్స్ అరుణ, ఉపాధ్యయులు శ్రీశైలం, శౌరీ తదితరులు పాల్గొన్నారు.

వాల్‌పోస్టర్ల ఆవిష్కరణ

బయ్యారం: తెలంగాణ విభజన సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని సీపీఐ జిల్లా కార్యదర్శి బి.విజయసారథి అన్నారు. సోమవారం ఈనెల 25నుంచి నిర్వహించనున్న సీపీఐ ప్రజాపోరు మహా పాదయాత్ర వాల్ పోస్టర్లను మండల కేంద్రంలో ఆవిష్కరించారు. కార్యక్రమంలో సీపీఐ రాష్ట్ర సమితి సభ్యుడు శ్రీనివాస్, బయ్యారం, కార్యదర్శులు శ్రీనివాస్ పాల్గొన్నారు.

రుణమాఫీ చేస్తాం

గార్ల: రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారం చేపట్టగానే రైతులకు రూ.2 లక్షలు రుణమాఫీ చేస్తామని ఇల్లందు నియోజకవర్గ కాంగ్రెస్ నాయకురాలు నాగమణి అన్నారు. మండలంలోని సీతంపేటలో సోమవారం ఆమె మాట్లాడారు. కార్యక్రమంలో రమేష్, పూర్ణయ్య పాల్గొన్నారు.

నోట్ బుక్కుల పంపిణీ

కేసముద్రం: ఇనుగుర్తి మండల కేంద్రంలోని జెడ్పీఎస్‌ఎస్, గురుకుల బాలికల పాఠశాలలో అమ్మానాన్న చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో సోమవారం ట్రస్టు అధ్యక్షుడు గంజి శ్రీనివాస్‌రెడ్డి విద్యార్థులకు నోట్ బుక్కులను అందజేశాడు. తన తల్లి గంజి ఉపేంద్రమ్మ వర్ధంతి సందర్భంగా అందజేసినట్లు తెలిపాడు. కార్యక్రమంలో సర్పంచ్ దార్ల రాంమూర్తి, ప్రిన్సిపాల్ విజయలలిత, ఇన్‌చార్జ్ హెచ్‌ఎం గోపి, ఎంపీటీసీ పింగిలి రజిత పాల్గొన్నారు.

పరీక్ష ప్యాడ్ల పంపిణీ

పెద్దవంగర: విద్యార్థులు కష్టపడి చదివి ఉత్తమ ఫలితాలు సాధించాలని దాత పెండెం లావణ్య ప్రేమ్‌కుమార్ దంపతులు అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో చదువుతున్న పదో తరగతి విద్యార్థులకు మండల కేంద్రానికి చెందిన లావణ్య పుట్టిన రోజును పురస్కరించుకొని 36మంది విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు, పెన్నులు అందజేశారు.

సన్మానం

దోర్నకల్: స్థానిక జైన్‌భవన్‌లో సోమవారం ఖమ్మంకు చెందిన అన్నం ఫౌండేషన్ నిర్వాహకులు అన్నం శ్రీనివాసరావును జైన మతస్థులు సన్మానించారు. ఖమ్మంలో అన్నం శ్రీనివాసరావు ఆధ్వర్యంలో అనాధాశ్రమం నిర్వహిస్తుండటం తోపాటు అనేక సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నాడు.

ఆర్థికసాయం

గూడూరు: మండల కేంద్రంలోని ఎస్సీ కాలనీకి చెందిన దళిత నిరుపేద నాగెల్లి భిక్షపతి అనారోగ్యంతో మృతిచెందాడు. సోమవారం సర్పంచ్ నూనావత్ రమేష్‌నాయక్ దహన సంస్కారాల నిమిత్తం ఆర్థికసాయం చేశాడు.

జరిమానా

మహబూబాబాద్: మున్సిపల్ సిబ్బంది పలు షాపులను తనిఖీ చేశారు. ఈసందర్భంగా శానిటరీ ఇన్‌స్పెక్టర్ శ్రీహరి మాట్లాడుతూ.. మూడు షాపులలో ప్లాస్టిక్ కవర్లు విక్రయిస్తున్నందుకు రూ.6వేల జరిమానా విధించామన్నారు. పర్యావరణ అధికారి క్రాంతి , సిబ్బంది పాల్గొన్నారు.

ప్రభుత్వ భూమి ఆక్రమిస్తే చర్యలు

మహబూబాబాద్: ప్రభుత్వ భూమిని ఆక్రమిస్తే సహించేది లేదని తప్పనిసరిగా చర్యలు తీసుకుంటామని తహసీల్దార్ నాగభవాణి హెచ్చరించారు. సోమవారం మున్సిపల్ పరిధిలోని ఐడీఓసీ ప్రక్కన గల కవిత కాలనీ సమీపంలో సర్వే నంబర్ 255లో పలువురు గుడిసెలను రెవెన్యూ సిబ్బంది తొలగించారు.


మృతుడి కుటుంబానికి చేయూత

తొర్రూరు రూరల్: మండలంలోని వెంకటాపురం గ్రామంలో అనారోగ్యంతో మృతి చెందిన ఓ నిరుపేద కుటుంబానికి వెంకటాపురం సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో రూ, 20వేల నగదును సోమవారం అందించారు. ట్రస్ట్ వ్యవస్థాపకుడు కొండ యాకన్న పాల్గొన్నారు.

రోడ్డుపై నీళ్లు నిల్వకుండా చూడాలి

కేసముద్రం: వర్షాలు కురిసిన ప్రతిసారి మండల కేంద్రంలోని అంబేడ్కర్‌సెంటర్‌లోని కాలనీల్లో వరదనీరు నిలుస్తుండటంతో కాలనీ ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారంటూ సోమవారం కాలనీ వాసులు నిరసన తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు అంబటి మహేందర్ రెడ్డి, నాగరాజు, సీపీఐ మండల కార్యదర్శి శేఖర్, తదితరులు పాల్గొన్నారు.

చిరుధాన్యాలతో మెరుగైన ఆరోగ్యం



పెద్దవంగర: మనం తీసుకొనే రోజువారి ఆహారంలో చిరుధాన్యాలను ఆహార పదార్థాలుగా తీసుకుంటే ఆరోగ్యంగా ఉంటామని సర్పంచ్ కేతిరెడ్డి దీపికరెడ్డి ఐసీడీఎస్ సూపర్‌వైజర్ కవితరెడ్డి తెలిపారు. సోమవారం మండలంలోని బొమ్మకల్లు, చిట్యాల గ్రామాల్లో ఐసీడీఎస్ ఆధ్వర్యంలో మానుకోట మహిళా శిశు మాసోత్సవాలు నిర్వహించారు.

మరిపెడ రూరల్: చిరుధాన్యాలతో మెరుగైన ఆరోగ్యం లభిస్తుందని అజ్మీర తండా సర్పంచ్ బానోత్ దేవికశ్రీనివాస్ అన్నారు. అజ్మీరతండా గ్రామ పంచాయతీ పరిధిలోని ఆయా అంగన్‌వాడీ కేంద్రాల ఆధ్వర్యంలో శిశు మాసోత్సవాలను సోమవారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్‌వైజర్ రాజ్యలక్ష్మి, కార్యదర్శి రామోజీ, అంగన్‌వాడీ టీచర్లు స్వర్ణ, విజయ, అచ్చమ్మ, సుజాత, తదితరులు పాల్గొన్నారు.